
సాక్షి
గుంటూరు
శుక్రవారం । 3 । ఫిబ్రవరి । 2023



పులిచింతల నీటి నిల్వ


అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 41.7333 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 4,485 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. దిగువకు 2,200 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద 2,212 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాలువకు 1,376 క్యూసెక్కులు విడుదలయ్యాయి.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా సోమవారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

30 రోజుల టెన్త్ కార్యాచరణ సిద్ధం

జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల కోసం రివిజన్, స్లిప్ టెస్టులను నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ గురువారం తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగన్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఎఫ్‌ఏ-3, 4, ప్రీ-ఫైనల్ పరీక్షల తేదీలు మినహా ఏప్రిల్ 2వ తేదీ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల వారీగా అన్ని సబ్జెక్టులకు తయారు చేసిన 30 రోజుల కార్యాచరణ ప్రణాళికను డీఈవోజీఎన్‌టీ.బ్లాగ్ స్పాట్.కామ్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు ఆయా సబ్జెక్టులు, తేదీల వారీగా 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రణాళికలు అమలుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

రెండో రోజు ఉత్సాహంగా పింఛన్ల పంపిణీ



నెహ్రూనగర్(గుంటూరు): వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ రెండో రోజు ఉత్సాహంగా సాగింది. జిల్లాలో వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్‌లు అందజేశారు. లబ్ధిదారుల వేలిముద్రలు, ఐరీష్ ఆధారంగా పింఛన్ నగదు పంపిణీ చేశారు. గుంటూరు జిల్లాలో రెండో రోజుతో 94.15 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో 2,53,754 మంది లబ్ధిదారులు ఉండగా వారి కోసం ప్రభుత్వం రూ.69.68 కోట్లు కేటాయించింది. బుధవారం సాయంత్రానికి 2,38,909 మంది లబ్ధిదారులకు రూ.65.62 కోట్ల నగదు అందజేశారు.

నేడు సాయి మందిర 17వ వార్షికోత్సవం

మంగళగిరి: పెదవడ్లపూడిలో వేంచేసిఉన్న భగవాన్ షిరిడీ సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం తెలిపారు. గురువారం ఆయన సాయి మందిరం వార్షికోత్సవ ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 5:30 గంటలకు కాగడ హారతి, 6:00 గంటలకు క్షీరాభిషేకం, 8 గంటలకు బాబాకు అన్నాభిషేకంతో పాటు ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ సంగీత గాయనీ, గాయకులతో సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ షో కళాకారులతో హాస్యవల్లరితో పాటు డూప్‌స్టార్స్, మిమిక్రీ, మ్యూజిక్ షో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. సాయి మందిర వార్షికోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి సేవలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేడు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి రాక

తాడికొండ: ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి శుక్రవారం రాజధాని ప్రాంతంలో పర్యటించనున్నట్లు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:45 గంటలకు రాయపూడి గ్రామంలోని ఈ-హెల్త్ సెంటర్లు, కురగల్లులోని అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.


సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 566.10 అడుగుల వద్ద ఉంది. ఇది 246.7898 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకు 9,700, ఎడమ కాలువకు 8,280, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 8,550, ఎస్ఎల్‌బీసీకి 1,800, వరద కాలువకు 320 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 28,650 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీరు పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 838.30 అడుగుల వద్ద ఉంది. ఇది 59.3974 టీఎంసీలకు సమానం.

ఆధ్యాత్మిక ఒడిలో.. పుస్తకాల గుడి

నేడు లంకా సూర్యనారాయణకు విశిష్ట సేవా పురస్కారం ప్రదానం

సిసలైన పుస్తక నేస్తం లంకా
- యాభై ఏళ్లలో లక్షకు పైగా గ్రంథాల సేకరణ
- వేంకటేశ్వరస్వామి ఆలయానికి దత్తం
- అన్నమయ్య గ్రంథాలయంగా విజ్ఞాన వెలుగుల ప్రసారం



గ్రంథాలు, చరిత్ర పుస్తకాలను పరిశీలిస్తున్న లంకా సూర్యనారాయణ తదితరులు


తెనాలి: పుస్తకంతో ఆయనకు సిసలైన స్నేహం కుదిరింది. అరుదైన గ్రంథాలను సేకరించడం ప్రవృత్తిగా మారింది. అయిదు దశాబ్దాల కృషితో సమకూరిన 1.35 లక్షల పుస్తకాలతో ఏకంగా గ్రంథాలయమే నడుస్తోంది. చదువరులకు జ్ఞానతృష్ణ తీరుస్తోంది. పరిశోధకులకు అపురూప నిధి. మరెన్నో పుస్తకాలు వెలుగులోకి వచ్చేందుకు తోడ్పడుతోంది. జ్ఞానసంపద వెలుగుకు రక్షరేఖగా నిలిచిన ఆ గ్రంథాలయ కాపరి లంకా సూర్యనారాయణ. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య కళావేదికపై జరిగే ప్రత్యేక సభలో ఆయనకు విశిష్ట సేవా పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లా ప్రొఫెసర్ ఆరేటి కృష్ణకుమారి, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ అతిథులు.

రచయితలు, కవుల సాంగత్యంతో అక్షరాలపై ఆపేక్ష..

లంకా సూర్యనారాయణ స్వస్థలం గుంటూరు దగ్గర్లోని పెదగొట్టిపాడు. 1936లో జన్మించారు. హిందూ కాలేజిలో ఇంటర్, ఏసీ కాలేజిలో బీఎస్సీ, తర్వాత బీఏ చేశారు. 1956లో సెంట్రల్ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా వృత్తి జీవితాన్ని ఆరంభించారు. హైదరాబాద్‌తో సహా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలుచోట్ల పనిచేసి, 1992లో గుంటూరులో సూపరింటెండెంట్ హోదాలో ఉద్యోగ విరమణ చేశారు. అదే నగరంలో స్థిరపడ్డారు. 1971 ప్రాంతంలో ఉద్యోగరీత్యా ఏలూరులో ఉన్నప్పుడు రచయితలు, కవులతో సాంగత్యం అక్షరాలపై అపేక్షను పెంచింది. పుస్తకాలను కొనడం, చదవడం, చదివించడం వ్యాపకమైంది. ఉద్యోగ విరమణతో అదే లోకమైంది. గత అయిదు దశాబ్దాలకు పైగా పుస్తకాలను కొనడం, సేకరించటం, భద్రపరుస్తూ వచ్చారు.

వేంకటేశ్వరస్వామికి పుస్తక భాండాగారం అంకితం

మిత్రులు గుమ్మడి రాధాకృష్ణమూర్తి, లక్ష్మీనరసయ్య, శ్రీహరిరావు మరికొందరితో కలిసి గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించారు. తన పుస్తక భాండాగారాన్ని స్వామివారికి సమర్పించారు సూర్యనారాయణ. స్వామివార్ల ప్రతిష్ఠ 1999లో జరగ్గా, సూర్యనారాయణ అందించిన లక్షా 35 వేల పుస్తకాలతో అక్కడ అన్నమయ్య గ్రంథాలయం, ఎందరో చదువరులకు యాత్రాస్థలంగా మారింది. పొత్తూరి వెంకటేశ్వరరావు, వీఏకే రంగారావు, సి.సుబ్బారావు, మేడసాని మోహన్, గొల్లపూడి మారుతీరావు, తనికెళ్ల భరణి, జస్టిస్ జాస్తి చలమేశ్వర్, శ్రీరమణ వంటి ప్రముఖులు ఎందరో సందర్శించారు.



పుస్తకంతో లంకా సూర్యనారాయణ

అద్భుత పుస్తకాల సమాహారం

ప్రాచీన, అధునాతన కావ్యాలు, పురాణాలు, శాస్త్రాలు, లక్షణ గ్రంథాలు, ఆయుర్వేద గ్రంథాలు, చిత్రకళా గ్రంథాలు, విమర్శనా గ్రంథాలు, అవధానం, జ్యోతిష్యం, వాస్తు, వ్యాకరణ శాస్త్రాలు, పీహెచ్‌డీ థీసిస్‌లు.. ఒకటనేమిటి? వివిధ రంగాలకు చెందిన వాఙ్మయమంతా ఇక్కడ నిక్షిప్తమై ఉందని అందరూ అంగీకరించారు. 880 భగవద్గీతలు, 774 భాగవతాలు, 1634 రామాయణాలు, 681 భారతిలు, 2,975పైగా స్వీయచరిత్రలు/జీవిత కథలు, 2000 శతకాలు, 1500 నాటకాలు, వెయ్యి సంగీత గ్రంథాలు, 150 సంవత్సరాల పంచాంగాలు, వెయ్యి నిఘంటువులు సహా ఉత్తమ జాతి పత్రికలెన్నో ఇక్కడ కొలువుదీరాయి. దిన, వార, మాసపత్రికల్లో వచ్చిన లలితకళా సంబంధ వ్యాసాల కత్తిరింపులు దాదాపుగా నాలుగు లక్షల వరకు ఉన్నాయి. అక్కడకు వచ్చినవారికే కాదు.. డిజిటలైజేషన్ చేసిన పుస్తకాల క్యాటలాగ్‌ను ఆన్‌లైన్‌లో చూసుకుని, ఏదైనా పుస్తకం కావాలని ఫోన్ చేసినవారికి పీడీఎఫ్ కాపీ పంపుతున్నారు. పత్రికల క్లిప్పింగులు కూడా స్కాన్ చేసి అందుబాటులో ఉంచగలిగితే తెలుగు భాషకు ఎంతో మేలు చేసినట్టవుతుంది.

హోరాహోరీగా సాక్షి ప్రీమియర్ లీగ్



మ్యాచ్‌లో తలపడుతున్న ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కాలేజీ-2, ఇంకొల్లు డీసీఆర్ఎం

ఒంగోలు: ఒంగోలు మినీ స్టేడియంలో బుధవారం ప్రారంభమైన సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు రెండోరోజైన గురువారం కూడా ఆసక్తికరంగా సాగాయి. మ్యాచ్‌లను తిలకించేందుకు పెద్దఎత్తున క్రికెట్ అభిమానులు విచ్చేశారు. 46 బౌండరీలు, 10 సిక్సర్లతో క్రీడాకారులు ఉత్సాహపరిచారు. తొలి మ్యాచ్‌లో డీసీఆర్ఎం ఇంకొల్లు-ఒంగోలు క్విస్ కాలేజీ-2 జట్లు తలపడ్డాయి. టాస్‌గెలిచిన డీసీఆర్ఎం జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా క్విస్ జట్టు 81 పరుగులు చేసింది. వాటిలో బ్యాట్స్‌మన్ సాధించిన పరుగులు 44 కాగా, మిగిలిన 37 పరుగులు అదనపు పరుగులే కావడం గమనార్హం. 82 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన డీసీఆర్ఎం జట్టు 9 ఓవర్లలో 69 పరుగులకే ఆలౌటైంది. పవన్ కళ్యాణ్ అనే క్రీడాకారుడు రెండు బౌండరీలు, రెండు సిక్సర్లతో 19 బంతుల్లో 27 పరుగులు చేయడంతో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగింది. రెండో మ్యాచ్ ఒంగోలు పేస్ ఇంజినీరింగ్ కాలేజీ-చీరాల సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన సెయింట్ ఆన్స్ జట్టు.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 7 బౌండరీలు, రెండు సిక్సర్లతో 76 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన పేస్ కాలేజీ జట్టు 9 బౌండరీలు, 2 సిక్సర్లతో 9 ఓవర్లలోనే 78 పరుగులు చేసి 5 వికెట్ల తేడాతో విజయాన్ని కైవసం చేసుకుంది.

లిఫ్ట్‌లను పరిశీలించిన డీఆర్ఎం

- తక్షణమే మరమ్మతులు చేయించాలని ఆదేశం
- గుంటూరు రైల్వే స్టేషన్‌లో వేగంగా అభివృద్ధి పనులు
- డీఆర్ఎం రామకృష్ణ

సాక్షి ఎఫెక్ట్



నూతన ప్లాట్‌ఫారం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ, పక్కన ఏడీఆర్ఎం శ్రీనివాస్

లక్ష్మీపురం(గుంటూరు): గుంటూరు రైల్వే స్టేషన్‌లో నెల రోజులుగా 1వ నంబర్ ప్లాట్‌ఫారం పైగల రెండు లిఫ్టులు, ఎస్కలేటర్ పనిచేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బుధవారం పనిచేయని లిఫ్టులు, ఎస్కలేటర్లు అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్ఎం రామకృష్ణ స్పందించారు. గురువారం డీఆర్ఎం రామకృష్ణ, ఏడీఆర్ఎం శ్రీనివాస్, సంబంధిత ఎలక్ట్రికల్ విభాగాధిపతులతో కలిసి రైల్వే స్టేషన్‌లోని 1వ నంబర్ ప్లాట్‌ఫారంపై లిఫ్టులు, ఎస్కలేటర్లను పరిశీలించారు. తక్షణమే ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం రామకృష్ణ మాట్లాడుతూ లిఫ్టులకు తక్షణమే మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ఎస్కలేటర్‌లను వినియోగించే సమయంలో ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కొంతమంది ఎస్కలేటర్‌ను నిలిపివేసి సెల్ఫీలు దిగడం చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైల్వే స్టేషన్‌లోని 1వ నంబర్ ప్లాట్‌ఫారంపై ప్రయాణికుల సౌకర్యార్థం మరో ఎస్కలేటర్ కోసం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం 7 లిఫ్టులు, 5 ఎస్కలేటర్లు ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా 1వ నంబర్ ప్లాట్‌ఫారంపై మరో ఎస్కలేటర్‌ను సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. 8వ ప్లాట్‌ఫారం వైపు సబ్‌వేలో కూడా 1 లిఫ్ట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమృత భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా గుంటూరు రైల్వే స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లోని పశ్చిమ పరిధిలోని నూతన ప్లాట్‌ఫారాన్ని అన్ని హంగులతో రూపొందించేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించారు.

26న గుంటూరులో డాగ్ షో

- దరఖాస్తులు ఆహ్వానం
- వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన ఐజీ, క్లబ్ సభ్యులు



డాగ్ షో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐజీ త్రివిక్రమవర్మ, రామచంద్రరాజు, లక్ష్మీనారాయణ

నగరంపాలెం(గుంటూరు): గుంటూరు కినల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ గుంటూరు మార్కెట్ సెంటర్‌లోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 'డాగ్ షో' నిర్వహించనున్నట్లు క్లబ్ గౌరవాధ్యక్షుడు, గుంటూరు రేంజ్ ఐజీ డాక్టర్ సీఎం త్రివిక్రమవర్మ తెలిపారు. గుంటూరులోని రేంజ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐజీ మాట్లాడారు. ఉదయం 9 గంటలకు షో ప్రారంభమవుతుందని తెలిపారు. గతంలో కోవిడ్-19కు ముందు గుంటూరు నగరంలో మొట్టమొదటిసారిగా డాగ్ షోను నిర్వహించామని గుర్తుచేశారు. సుమారు 275 మంది దరఖాస్తులు చేయగా, భిన్నమైన జాతి కుక్కలతో యాజమానులు హాజరయ్యారని చెప్పారు. నమ్మకం, ఆప్యాయత, విశ్వాసం అధికంగా కనబరిచే శునకాలకు సంబంధించి మంచి కార్యక్రమం నిర్వర్తించడం అభినందనీయమన్నారు. రానున్న షో ఎంతో ఉత్సాహంగా కొనసాగనుందని తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు పి.రామచంద్రరాజు మాట్లాడుతూ ఆల్ బ్రీడ్ చాంపియన్‌షిప్- డాగ్ షో ప్రవేశ రుసుం (ఎంట్రీ ఫీజు) రూ.500, ముగ్గురికి కూపన్లు అందిస్తామన్నారు. శునకాలకు ఉపయోగపడే మంచి కిట్‌ను కూడా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం 6 గంటలకు శునకాలతో ప్రత్యేక ప్రదర్శన (డాగ్ షో) ఉంటుందని చెప్పారు. కుక్కలకు అవసరమైన చికిత్సా విధానం, పెట్ దుకాణాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 97047 93194, 77021 53243 సెల్ నంబర్లలో సంప్రదించాలని కార్యదర్శి ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతరం డాగ్ షోకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

మహిళల మనోధైర్యం గొప్పది

- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
- ఆల్ ఇండియా సైకిల్ టూరిస్ట్‌కు అభినందనలు



సైక్లిస్ట్ ఆశ మాల్వియాతో కలెక్టర్, ఉమ్మారెడ్డి, డొక్కా, రోశయ్య

గుంటూరు వెస్ట్: మహిళల మనోధైర్యం ఎంతో గొప్పదని, వారు అనుకున్నదాని కోసం ఎన్నో త్యాగాలు చేసి సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆల్ ఇండియా సైకిల్ టూరిస్ట్ ఆశ మాల్వియా గురువారం గుంటూరుకు వచ్చిన సందర్భంగా ఆమెను కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్‌తో పాటు శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవర ప్రసాద్, పొన్నూరు శాసన సభ్యుడు కిలారి వెంకట రోశయ్య, స్టెప్ సీఈఓ పల్లవి, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు ఘనంగా సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం టూరిస్టులకు ప్రత్యేకంగా మహిళలకు అత్యంత భద్రమైన ప్రాంతమని ఆశ మాల్వియా చూపే ప్రయత్నం చాలా గొప్పదన్నారు.

ఇక్కడి ప్రజలు స్నేహశీలులు

ఆశ మాల్వియా మాట్లాడుతూ తాను మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్ ప్రాంతానికి చెందిన వ్యక్తినని చెప్పారు. నేషనల్ ప్లేయర్ మౌంటనీరింగ్‌గా పనిచేస్తున్నానన్నారు. ఈ రంగంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ కూడా సాధించానని తెలిపారు. ప్రపంచ పర్యాటకం చేసే ఒంటరి మహిళా టూరిస్టులకు భారత్ గొప్ప భద్రత కలిగిన దేశంగా ఉందనే సత్యాన్ని చెప్పేందుకే ఈ యాత్ర ప్రారంభించానన్నారు. గత ఏడాది నవంబర్ 1న ప్రారంభమైన తన సైకిల్ యాత్ర మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు ద్వారా 7 రాష్ట్రాల్లో సాగిందని వివరించారు. ఇప్పటి వరకు 9,000 కి.మీ. ప్రయాణించానని ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి ఢిల్లీ చేరుకుంటానని చెప్పారు. ఏపీ ప్రజలు స్నేహశీలులన్నారు.

ఐజీ అభినందనలు

నగరంపాలెం: సైకిల్ యాత్ర చేస్తున్న ఆశమాల్వియాను గురువారం గుంటూరు రేంజ్ ఐజీ డాక్టర్ సీఎం త్రివిక్రమవర్మ అభినందించారు. ఈ యాత్రలో భాగంగా గుంటూరు నగరానికి విచ్చేసిన ఆశమాల్వియాకు తన కార్యాలయంలో ఐజీ పుష్పగుచ్ఛం అందజేశారు.

నాన్ జంబ్లింగ్‌లో ఇంటర్ ప్రాక్టికల్స్

- ఏ కళాశాలలో చదివే విద్యార్థులకు అక్కడే ప్రాక్టికల్స్
- 26 నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 170 కళాశాలల్లో నిర్వహణకు ప్రతిపాదనలు



ప్రాక్టికల్స్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం సైన్స్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 26 నుంచి ప్రయోగ పరీక్షలు (ప్రాక్టికల్స్) నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాతిపదికన సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు వీలుగా అవసరమైన పరీక్షా కేంద్రాలను గుర్తించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో అన్ని యాజమాన్యాల్లోని జూనియర్ కళాశాలల్లో సీనియర్ ఇంటర్ సైన్స్ కోర్సులు చదువుతున్న 35,887 మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణకు 170 కళాశాలలను ఎంపిక చేసిన అధికారులు ఆమోదం కోసం ఇంటర్మీడియెట్ బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. నాన్ జంబ్లింగ్ విధానంలో ఏ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే కళాశాలలో ప్రాక్టికల్స్ నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంతో అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాక్టికల్స్‌కు సన్నద్ధమవుతున్న విద్యార్థుల్లో ఎంపీసీ విభాగం నుంచి 28,771 మంది, బైపీసీ విభాగం నుంచి 7,116 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంటర్మీడియెట్ బోర్డు యంత్రాంగం ఆయా కళాశాలల్లోని ప్రయోగశాలల్లో ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలు, రసాయనాలు ఉన్నదీ, లేనిదీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఒకే విడతలో ప్రాక్టికల్స్ పూర్తి చేయనున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ప్రయోగ పరికరాలు, కెమికల్స్, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్న కళాశాలల్లోనే ప్రాక్టికల్ కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు ఆర్ఐవో జి.సునీత చెప్పారు. నాన్ జంబ్లింగ్ విధానంలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధమవుతున్నట్లు స్పష్టం చేశారు.

అభివృద్ధికి సమష్టి కృషి

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా ప్రజా పరిషత్ అభివృద్ధికి పరిపాలనాధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో సీఈవో జె.మోహనరావుతో కలిసి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ జెడ్పీ కార్యకలాపాలకు సంబంధించిన ఫైళ్లను పెండింగ్‌లో ఉంచరాదని, ఎటువంటి ఫైల్ అయినా మూడు రోజులకు మించి పెండింగ్‌లో ఉంచవద్దని స్పష్టం చేశారు. ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సీఈవో మోహనరావు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్నా ఉద్యోగులు తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.



భూముల రీసర్వేకు ప్రజల మద్దతు

కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, చిత్రంలో జేసీ రాజకుమారి

గుంటూరువెస్ట్: భూముల రీ సర్వేకు ప్రజలు, రైతుల నుంచి మంచి స్పందన వస్తుందని అందుకే కార్యక్రమం విజయవంతంగా నడుస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నిర్వహించిన వీడియో సమావేశానికి స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జేసీ రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన రీసర్వే సంతృప్తికరంగా ఉందన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ల్యాండ్ కన్వర్షన్స్ చాలా వరకు క్లియర్ చేశామన్నారు. రబీతో పాటు తుంపర, బిందు సేద్యం కూడా విస్తరణకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా ఉగాధికి వీలైనన్ని గృహాలు ప్రారంభిస్తామని చెప్పారు.

HR Executive - 1
Admin Executive - 1
Sales Manager - 3
Sales Executive - 15
1st Line Sai Nagar Narasaraopet | Feb 3,4 10am - 12pm
PH : 95 73 47 43 47
rtha Finance & Investments — Authorised Sub Broker of Motilal Oswal

రేపటి నుంచి సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీలు

గుంటూరువెస్ట్(క్రీడలు): శాప్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు సీఎం కప్ జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తామని స్టెప్ సీఈఓ ఎస్.పల్లవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన వారిని ఈనెల 22 నుంచి 26 వరకు తిరుపతిలో జరగనున్న రాష్ట్ర పోటీలకు పంపిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు కె.పాల్‌కుమార్ (సెల్ నెంబర్ 92906 67994)ను సంప్రదించాలన్నారు.

దళిత వ్యతిరేకి చంద్రబాబు

- జగనన్న పాలనలో దళితులకు పూర్తి సంక్షేమ పథకాలు అందుతున్నాయి
- వైఎస్సార్‌సీపీలోనే ఉంటా జగనన్నతోనే నా రాజకీయ ప్రయాణం
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మేకతోటి సుచరిత



గుంటూరురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో దళితులకు అన్నీ రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. గురువారం నగరంలోని బ్రాడీపేట నందున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సుచరిత మాట్లాడారు. దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా?.. అని ఆనాడు చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. చంద్రబాబు పూర్తిగా దళిత వ్యతిరేకి అని మండిపడ్డారు. తాను పార్టీ మారుతున్నానంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఎమ్మెల్యే ఖండించారు. సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలను ఆధారంగా తీసుకొని కొన్ని ప్రధాన ఛానళ్లు.. పేపర్లలో వస్తున్న కథనాలపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. కావాలనే ఎల్లో మీడియా ఈ దుష్ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. జగన్ ఆశీర్వదించి ఎక్కడ పోటీ చేయమంటే అక్కడినుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంచి స్పందన వస్తుందని వివరించారు. ప్రత్తిపాడు ప్రధాన రహదారి నిర్మాణం పనులు త్వరలో ప్రారంభిస్తారన్నారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రత్తిపాడు నియోజకవర్గంలోనే రూ.7.60 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సాయం అందజేశామన్నారు. గుంటూరు చానల్ పనులు ప్రారంభించారని అందుకు భూసేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. దానికోసం రూ.100 కోట్లు త్వరలో విడుదల చేస్తారని తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

- ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం
- నిశ్చితార్థానికి కేక్ తెచ్చేందుకు వెళ్తుండగా ఘటన



ప్రమాదంలో మృతి చెందిన వినయ్



గాయపడ్డ శివభద్రినాథ్

మేడికొండూరు: వారు ఇద్దరు చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు, ఒకే కుటుంబానికి చెందిన బావ, బావమరుదులు ఇంజినీరింగ్ చదుతున్నారు. మరికొద్ది గంటల్లో జరగనున్న తమ బంధువుల అమ్మాయి నిశ్చితార్థ వేడుకకు అవసరమైన కేక్ తీసుకొచ్చేందుకు వెళ్తుండగా మృత్యువు టిప్పర్ లారీ రూపంలో కబళించింది. ఫలితంగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మేడికొండూరు మండలం పేరేచర్ల సత్తెనపల్లి రోడ్డులోని గుంటూరు బ్రాంచ్ కెనాల్ వద్ద గురువారం జరిగింది. మేడికొండూరు మండలం పొట్లపాడుకు చెందిన పి.వినయ్ చేబ్రోలు ఇంజినీరింగ్ కాలేజీలో చివరి సంవత్సరం చదువుతున్నాడు. అతని మేనత్త కొడుకు సత్తెనపల్లికి చెందిన జెట్టి శివభద్రినాథ్ మేడికొండూరు విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్నార్సై ఇంజినీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇద్దరికి దగ్గర బంధువు అయిన అమ్మాయికి నిశ్చితార్థం పొట్లపాడు గ్రామంలో జరగనుండటంతో వారిరువురు కళాశాలకు సెలవు పెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వేడుకకు కేక్ అవసరం పడింది. కేక్ తెచ్చేందుకు వారిద్దరూ పేరేచర్లకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మార్గంమధ్యలో పేరేచర్ల కాలువ వంతెన వద్ద మట్టి లోడుతో లారీ వేగంగా వస్తూ ఎలాంటి ముందస్తు సిగ్నల్ వేయకుండా సడన్‌గా కుడి కాలుకట్ట వైపుకు తిప్పాడు. వేగనియంత్రణ కోల్పోయిన టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ద్విచక్రవాహనం లారీ వెనుక చక్రాల కింద పడిపోయింది. కింద పడిపోయిన వినయ్(20)ను లారీ కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో అతని శరీరం రెండు భాగాలుగా విడిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివ భద్రినాథ్‌కు అధిక రక్తస్రావం జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. సమాచారం తెలుసుకుని అక్కడకు చేరుకున్న మేడికొండూరు సీఐ ఆల్తాఫ్ హుస్సేన్ తీవ్రంగా గాయపడిన శివను వైద్యం నిమిత్తం ఆటోలో గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అదే మార్గాన వెళ్తున్న మేడికొండూరు తహసీల్దార్ జి కరుణ కుమార్ ప్రమాద సంఘటనను పరిశీలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఇరువురు కుటుంబీకులు అక్కడకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. కొద్ది నెలలలో ఇంజినీరింగ్ చదువు పూర్తి చేసుకొని మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబానికి అండగా ఉంటావని కన్న కలలు ఆవిరి చేశావా అంటు వినయ్ మృతదేహంపై పడి తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. మేడికొండూరు పోలీసులు కేసున మోదు చేసి దర్యా ప్తు చేపట్లారు.

ఏప్రిల్‌లో దూరవిద్య టెన్త్, ఇంటర్ పరీక్షలు

గుంటూరుఎడ్యుకేషన్: ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) ఆధ్వర్యంలో దూరవిద్య టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి 17 వరకు జరగనున్నట్లు సంస్థ డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ప్రాక్టికల్స్ ఏప్రిల్ 18 నుంచి 23 వరకు జరుగుతాయని తెలిపారు. ఆయా పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 15లోపు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏపీ ఆన్‌లైన్ కేంద్రం తోపాటు ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే ద్వారా పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. పరీక్షల టైం టేబుల్, పరీక్ష ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఓపెన్ స్కూల్.ఏపీ.జీవోవీ.ఇన్ సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు చంద్రిక ఎంపిక



చంద్రిక, ప్రతిమలకు కప్‌ను అందజేస్తున్న రమేష్, రాజారెడ్డి, తదితరులు

తెనాలిఅర్బన్: ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్–17 బాలికల వాలీబాల్ పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని స్కూల్ హెచ్ఎం కె.రాజారెడ్డి, పీడీ జె.రమేష్ తెలిపారు. జట్టులో తెనాలి చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినిలు వై.చంద్రిక, కె.ప్రతిమ పాల్గొని మంచి ప్రతిభ చూపించారని చెప్పారు. వై.చంద్రిక జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించిందన్నారు. వీరిని గురువారం పాఠశాల ఆవరణలో అభినందించి కప్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెలగా సుభాష్‌చంద్రబోస్, ఈ.అంబారీషుడు, డి.శ్రీనివాసరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు సమర్థంగా అందించాలి



యర్రబాలెంలో సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ కె సుజాత

- సచివాలయ సిబ్బందికి ప్రిన్సిపల్ సెక్రటరీ సునీత సూచన
- యర్రబాలెంలో ఆకస్మిక తనిఖీ

మంగళగిరి: సచివాలయ ఉద్యోగులు వలంటీర్లతో మమేకమై ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలని హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత అన్నారు. మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం 3వ సచివాలయాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేసి అటెండెన్స్ పరిశీలించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు నిబద్ధతతో తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని, సర్వీసెస్‌కు సంబంధించి రెమిటెన్స్ అమౌంట్ ఏ రోజుకు ఆ రోజు క్లియర్ చేసి బ్యాంకులో డిపాజిట్ చేయాలని సూచించారు. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సెక్రటరీలు వార్డుల్లో సర్వేలు సక్రమంగా నిర్వహించడంతో పాటు వలంటీర్లను సమన్వయపర్చుకుని ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించి విధులకు హాజరుకావాలన్నారు. విధి నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని, తద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమ మాలినితో పాటు పలువురు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ ప్రారంభం



సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి, వీసీ ఆచార్య పి రాజశేఖర్ తదితరులు

ఏఎన్‌యూ: నెడ్‌కాప్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 2 మెగావాట్స్ రూఫ్ టాప్ సోలార్ జనరేషన్ ప్లాంట్‌ను గురువారం కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో కూడా 80 కేవీ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఛార్జీలు చాలా ఆదా అయ్యాయన్నారు. ఇలాంటి నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ వినియోగం వల్ల ఖర్చుతోపాటు కాలుష్యాన్ని కూడా నివారించవచ్చన్నారు. ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి రాజశేఖర్ ప్రసంగిస్తూ ఏఎన్‌యూకి న్యూఢిల్లీకి చెందిన ఆర్ఈసీ (రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్) సంస్థ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. నెడ్‌కాప్ సంస్థ ఆ ప్లాంట్ ఏర్పాటు పనులు, నిర్వహణ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధర్, ఆచార్య స్వరూపరాణి, ఆచార్య సిద్దయ్య, ఓఎస్‌డీ ఆచార్య సునీత, డీఈఈ ఎన్ వెంకటేశ్వరరావు, నెడ్‌కాప్ జిల్లా మేనేజర్ వి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12న బీపీ మండల్ విగ్రహావిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తానరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు

- బీసీల ఆత్మగౌరవ సభ
- రాజ్యసభ సభ్యుడు బీద మస్తానరావు
- బీసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

గుంటూరు రూరల్: దేశంలో బీపీ మండల్ నివేదికలను అమలు చేసి బీసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు బీద మస్తానరావు తెలిపారు. గురువారం నగర శివారుల్లోని ఇన్నర్ రింగ్‌రోడ్డు నందు బీపీ మండల్ విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో బీసీల ఆత్మగౌరవ సభ, బీపీ మండల్ విగ్రహావిష్కరణ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఎంపీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 72 కోట్ల మంది బీసీలు ఉన్నారని కానీ కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖలేదని చెప్పారు. బీపీ మండల్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి విన్నవించారు. అదేవిధంగా బీపీ మండల్ సిఫారసులు మేరకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జనగణన చేపట్టాలని కోరారు. ఈ నెల 12వ తేదీన నగర శివారుల్లోని అమరావతి రోడ్డు ఇన్నర్ రింగ్‌రోడ్డు చిల్లీస్ సెంటర్‌లో ప్రతిష్ఠించనున్న బీపీ మండల్ విగ్రహా విష్కరణ, బీసీల ఆత్మగౌరవ సభను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా ఆర్థిక రుగ్మతలను అసమానతలు తొలగించడానికి బీసీల ఆత్మగౌరవ సభను నిర్వహిస్తున్నారన్నారు. బీసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బీసీ కమిషన్‌లో ఉన్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బోనబోయిన శ్రీనివాస్, కేసన శంకరరావు, ఆలా వెంకటేశ్వరరావు, క్రాంతికుమార్, గోళ్ల శివశంకర్, తాళ్ల వీరయ్య, పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బుడంపాడు హత్య కేసులో నిందితుడి అరెస్ట్

గుంటూరు రూరల్: బుడంపాడు గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని గురువారం నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. బుడంపాడు గ్రామానికి చెందిన చెరుకూరి వేణు (30) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుటాడు. ఈ క్రమంలో అదే గ్రామం వేణు నివసించే వీధికి చెందిన అతని కజిన్ చెరుకూరి జయకృష్ణ నగర శివారుల్లోని ఒక బార్‌లో మద్యం సేవించేందుకు మంగళవారం రాత్రి వెళ్లాడు. అదేసమయంలో వేణు అదే బార్‌లో మద్యం సేవించేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో జయకృష్ణకు బార్‌లో వేరే వ్యక్తులకు వివాదం జరుగుతున్న తరుణంలో వేణు జయకృష్ణతో వివాదం పడుతున్న వ్యక్తులకు సపోర్ట్‌చేసి జయకృష్ణను అక్కడినుంచి బయటకు తీసుకెళ్లాడు. దీంతో ఆగ్రహానికి గురైన జయకృష్ణ వేణుతో వివాదానికి దిగాడు. దీంతో వేణు మద్యం తీసుకుని బయటకు వచ్చి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మద్యం సేవిస్తున్నాడు. అదేవిధంగా కోపంతో ఉన్న జయకృష్ణ మద్యం తీసుకుని గ్రామంలోని పంచాయతీ ఆఫీసు వద్దకు వచ్చి వేణుతో మరలా వివాదానికి దిగాడు. మద్యం మత్తులో వేణుపై తన వద్దనున్న కత్తితో పొడిచి పరారయ్యాడు. దీంతో వేణు అక్కడికక్కడే మృతి చెందగా గ్రామస్తులు, మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు జయకృష్ణను అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరం ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1–3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట.Gnt:8008145999

■ ఒకే సం॥లో Govt.Job మెరిట్‌పై సాధించగలిగే విధంగా 10th/ఇంటర్/ITI/డిప్లొమా/ డిగ్రీ వారికి సింగిల్ కోచింగ్‌లో సాధించగలిగే విధంగా శిక్షణ. విజయశ్రీ కోచింగ్. 9948657324

REAL ESTATE

■ 1 సెంటు 30 వేలు 1చ॥గ 610రూ, 25సెంట్ల భూమిలో 100 ఎర్రచందనం మొక్కలతో కేవలం 7.50 & 8.50లక్షలు పట్టాదారు పాసు పుస్తకం కలదు. 10సం॥లకు సుమారు కోటి రూపాయలు పైనే ఆదాయం. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9908188888

PLOT FOR SALE

■ న్యూ వెంచర్ : 100గ॥లు ఫ్రీ, ఎకరం 16లక్షలు 400 శ్రీగంధం చెట్లుపై అధిక ఆదాయం. రోడ్డుకు దగ్గరలో 1ఎ & 1/2 ఎర్రచందనం కలవు. 8801803889

SERVICES

DOCUMENT MISSING

■ గుంటూరు సిటీ, మల్లికార్జునపేట నివసించు, D.No:33-3-89 ...

GOLD FINANCE

HEALTH CARE

MARRIAGE SERVICES

WANTED

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ Gnt చౌడవరంలో, బోయపాలెంలో స్పిన్నింగ్ మిల్స్‌లో, కాలేజీలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం. 9848091341, 9346176356

■ లక్ష్మీపురం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ గరల్స్ కావలెను. అర్హత: 10th పాస్, జీతం: 10,000/- మొదలు. 9505877888, 9989645457

■ స్వీపర్‌గా పనిచేయుటకు ఆడమనిషి కావలెను. భోజనం, వసతి కల్పించబడును. జీతం: పనిని బట్టి 8000/- నుండి 10000/- వరకు ఇవ్వబడును. మాస్టర్‌మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 80085 56088

■ ఆఫీసు అసిస్టెంట్ కమ్ రిసెప్షనిస్ట్ కావలెను. డిగ్రీ, 5సం॥లు అనుభవం, తెలుగు, ఇంగ్లీషులపై పరిజ్ఞానం ఆసక్తి గల వారు రెజ్యూమలను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ గుంటూరు, చిలకలూరిపేటలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. శాలరీ: 15,000 నుండి 30,000/-. 6305481560, 7013873164

■ Old Age మనిషి దగ్గర నైట్ డ్యూటీ చేయుట ...

■ Intel High School, Perecharla Wanted Natural Science teachers to teach 8th & 9th Classes part time. Salary Rs. 4k-5k per hour. 9908098073

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి: 90630 89233.

■ శ్రీకృష్ణ హోమ్‌కేర్ (Govt. Reg.) Hyd లో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీలు/పు॥ కావలెను ...

■ JOB VACANCY. Age 18 to 45, 10th to Any Degree, Office job 18000 to 25000, Work from home 15000 to 18000, ✆ 8712008071

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/-
97034 67843
97030 13015
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వండి. ...

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
డి.నం.3-4-1013/A, 1వ అంతస్తు, కమ్యూనిటీ ఎమినిటీ సెంటర్ (CAC) TSRTC బస్‌స్టేషన్ కాచిగూడ, హైదరాబాద్ - 500027. ఫోన్ నం: 040-29807791, ఇ-మెయిల్: sbi.18359@sbi.co.in

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ...

ఆస్తుల వివరణ
అక్ర ఐడి: SBIN200039555400
i) రిజర్వు ధర: రూ.54,80,000/- ...
ii) వేలం తేదీ: 08.03.2023, సమయం: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. ...
అక్ర ఐడి: SBIN200039556371
i) రిజర్వు ధర: రూ.1,00,00,000/- ...
ii) వేలం తేదీ: 08.03.2023, సమయం: ఉ.12.00 గం. నుండి మ.01.00 గం. ...
https://bank.sbi / www.sbi.co.in మరియు www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp
తేదీ: 02.02.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా